ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

- అర్జీలను స్వీకరించిన అధికారులు
- పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశం

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టరేట్ విజయేందర్ రెడ్డి

మేడ్చల్, జూన్ 9 : సమస్యల పరిష్కారానికి ప్రజావాణి నిర్వహిస్తున్నామని, అధికారులు ప్రజా సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపాలని అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి డీఆర్వో హరిప్రియతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలపై 70 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు కలెక్టరేట్‌కు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. తిరస్కరించే దరఖాస్తుల గురించి కూడా ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి

చర్లపల్లి: కాప్రా మండల పరిధిలోని ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు చర్లపల్లి డివిజన్ బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రచార కన్వీనర్ కొమ్ము నర్సింగ్‌రావు, జిల్లా నాయకులు లక్ష్మణ్‌గౌడ్, నాథం, గణేశ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

రామంతాపూర్: మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలు సమస్యలపై బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్ ఆంజనేయులుకు వినతి పత్రం సమర్పించారు. సభ్యులు మాట్లాడుతూ తమ కాలనీలో రోడ్డు ఆక్రమణ, పారిశుధ్యం గురించి అధికారుల దృష్టికి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో బీరప్ప గడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శివకుమార్, లక్ష్మీనారాయణ, నాగరాజు సాయిబాబా,శ్రీనివాస్ , నవీన్,శ్రీనివాస్, కృష్ణ , దేవేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కీసర వార్డు కార్యాలయాన్ని తొలగించొద్దు

మేడ్చల్: దమ్మైగూడ మున్సిపాలి పరిధిలో కీసర వార్డు కార్యాలయాన్ని తొలగించొద్దని కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, కీసరగుట్ట మాజీ ట్రస్టు బోర్డు సభ్యుడు రమేష్ ముదిరాజ్ కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. కీసరలో సుమారు 20 వేల జనాభా ఉంటుందని, కార్యాలయాన్ని మార్చితే ప్రజలు ఇబ్బంది పడుతారన్నారు. ప్రజల సౌకర్యార్థం ఉన్న కీసర వార్డు కార్యాలయన్ని యథావిధిగా ఉంచాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో కీసర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులడు ఎర్ర సాయిలు, పండుగ రాజలింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుకు వినతిపత్రం సమర్పిస్తున్న కాలనీవాసులు

మేడ్చల్: కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించిన నాయకులు

షాపింగ్ కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకోవాలి

కాప్రా: కాప్రా సర్కిల్ ఏఎస్‌రావునగర్ డివిజన్ జైజవాన్ కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి పదికమర్షియల్ షట్టర్‌లను జీహెచ్ఎంసీ స్వాధీనం చేసుకోవాలని, ఇప్పటి వరకు దానిపై వసూలు చేసిన అద్దెను జీహెచ్ఎంసీకి జమ చేయాలని కోరుతూ సమాచార హక్కు సాధన సమితి, జిల్లా ప్రతినిధి తాడూరి గగన్‌కుమార్ నగరంలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌కు స్వయంగా ఫిర్యాదును అందజేసి జైజవాన్‌కాలనీ కమర్షియల్ షట్టర్స్ పరిస్థితిని ఆయన పూర్తిగా వివరించారు. దీనిపై సంబంధిత అడిషనల్‌కమిషనర్, ఇతర అధికారులతో మాట్లాడిన కమిషనర్ పూర్తిస్థాయిలో షాపింగ్ కాంప్లెక్స్ విషయంపై విచారణ జరుపుతామని, తప్పక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు గగన్‌కుమార్ తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం

లక్ష్మాపూర్‌లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ పవన్‌కుమార్

శామీర్‌పేట, జూన్ 9: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దామని మూడుచింతలపల్లి కమిషనర్ పవన్‌కుమార్ కోరారు. మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్ నిషేధంపై ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లక్ష్మాపూర్ వార్డులో కిరాణా షాప్స్ , ఫాస్ట్ ఫుడ్ సెంటర్, మెడికల్ షాప్స్ వారికి ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడినచో జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది, లక్ష్మాపూర్ వాసులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు అనుకూలంగా రైళ్ల రాకపోకలు సాగించాలి

నేరేడ్‌మెట్, జూన్ 9: ప్రయాణికులకు అనుకూలంగా రైళ్ల రాకపోకలు సాగించాలని సబర్బన్ ట్రైన్ అండ్ బస్ ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నూర్, భరద్వాజ్ సోమవారం మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. తుంగభద్ర ఎక్స్ ప్రెస్‌ను కాచిగూడ నుంచి కాకుండా మేడ్చల్ నుంచి ప్రారంభిస్తే బొల్లారం, మల్కాజిగిరి ప్రాంత వాసులకు ఉపయోగపడుతుందని, విశాఖ–మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌ను అటు కర్నూల్ వరకు కానీ లేదా రాయచూరు మీదుగా మంత్రాలయం వరకు పొడిగిస్తే శ్రీ రాఘవేంద్ర స్వామి భక్తులకు సౌకర్యంగా ఉంటుందని, మల్కాజిగిరి స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలపాలని కోరారు. కృష్ణఎక్స్‌ప్రెస్‌ను ఆర్‌కేనగర్‌లో నిలపాలని, చర్లపల్లి నుంచి పలు దిక్కుల ఎంఎంటీఎస్ రైళ్లు నడిపేలా చూడాలని కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ద్వారా రైల్వే బోర్డు అనుమతులు పొందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ డివిజన్ అభివృద్ధికి తోడ్పడిన భారత ప్రభుత్వ, రైల్వే మంత్రిత్వ శాఖ సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఈ సందర్భంగా నగర ప్రయాణికుల తరుపున జెడ్ ఆర్‌యూసీసీ మెంబర్ నూర్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మేడ్చల్ రూరల్, జూన్ 9: గుండ్ల పోచంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కేవీ రెడ్డి నగర్, గోద్రెజ్, కండ్లకోయ ఫీడర్ల ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు గుండ్లపోచంపల్లి విద్యుత్ ఏఈ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కరెంట్ తీగలకు ఆనుకుని ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున మంగళవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేవీ రెడ్డి నగర్, మైపీ విల్లాస్, అంతం విల్లాస్, గోద్రెజ్ పరిశ్రమ లైన్, కండ్లకోయ గ్రామం, రైల్వే ట్రాక్ రోడ్డు, సుతారిగూడ గ్రామాల్లో కరెంటును నిలిపివేసినట్లు ఆయన తెలిపారు.

పేదల ప్లాట్లను ఆక్రమిస్తున్నా పట్టని ప్రభుత్వం

పోచారం, జూన్ 9: పేదల ప్లాట్లను ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్న భూ ఆక్రమణదారులకు పోలీసులు, రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారని పోచారం మున్సిపాలిటీ ఏకశిలా నగర్ ప్లాట్ల యజమానులు ఆరోపించారు. ఏకశిలా నగర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన పేద ప్రజలు ఇక్కడి భూఆక్రమణ దారునితో తీవ్ర ఇబ్బందులకు గురికావల్సి వస్తుందని అన్నారు. ఏకశిల నగర్ భూములను ఆక్రమించేందుకు వెంకటేశ్వరావు అనే వ్యక్తి తన సొంత గూండాలతో ఆదివారం రాత్రి రెండు జేసీబీలతో ఇక్కడి నిర్మాణాలను, ప్లాట్ల హద్దు రాళ్ళను తొలగించడంతో సోమవారం ఇక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాధితులు సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ భూ ఆక్రమణ దారునిపై మండి పడ్డారు. ఇక్కడే నివాసం ఉంటున్న ఏకశిల నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెరుకు శివారెడ్డి ఇంటిపై భూ ఆక్రమణ దారుని మనుషులు అదేరాత్రి దాడిచేసి శివారెడ్డి భార్య చెరుకు కవితను బెదిరించి ఆమెవద్ద ఉన్న నాలుగున్నర తులాల బంగారపు పుస్తెలతాడు, 5 తులాల బంగారు గాజులను బలవంతంగా లాక్కుపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా ఏకశిలా నగర్ భూఆక్రమణ దారుని పై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

హరీశ్‌రావుకు మద్దతుగా తరలిన నాయకులు

ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డితో కలిసి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామంతాపూర్ ,జూన్ 9: కాళేశ్వరం కమిషన్ ముందు హాజరయ్యేందుకు వెళుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపు మేరకు రామంతాపూర్ నుంచి తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్‌కే భవన్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కాళేశ్వరం సమస్యను సృష్టించిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్‌శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, చాంద్ పాషా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వీ కర్ణన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,జూన్ 7: ప్రజలకు ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ. కర్ణన్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఆనందబాగ్,విష్ణుపూరి కాలని, ఓల్డ్ నేరెడీమేట్,ఓల్డ్ మల్కాజిగిరి, ఆర్కేనగర్ కాలనీల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

రామంతాపూర్, జూన్ 9: హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ డివిజన్ లోని వెంకటరెడ్డినగర్‌లో రూ.90 లక్షలతో జరుగుతున్న సీసీరోడ్డు పనులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వెంకట్ రెడ్డి నగర్ వీధినెంబర్ 11 లోని డ్రైనేజీ సమస్య తెలుసుకొని త్వరలోనే డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. అదేవిధంగావెంకట్ రెడ్డి నగర్ వీధి నెంబర్ 14 లో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని స్థానికులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు డీఈ నాగమణి,ఏఈ సాయికిరణ్, వెంకట్ రెడ్డి నగర్ అధ్యక్షులు గడ్డం సాయికిరణ్ ,పాల్గొన్నారు.

హబ్సిగూడ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ చేతన.

వీవీ ప్యాడ్ గోదాం పరిశీలన

వీవీ ప్యాడ్‌ల గోదాంను తనిఖీ చేసిన చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ గౌతమ్, వివిధ పార్టీల నాయకులు

మేడ్చల్, జూన్ 9: జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న వీవీ ప్యాడ్ గోదాంను సోమవారం చీఫ్ ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఈవో, జిల్లా ఎన్నికల అధికారి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వేర్‌హౌజ్ సీల్ తెరిచి గోడౌన్‌లోని ఈవీఎం, వీవీ ప్యాడ్‌లు భద్రపరిచిన పెట్టెలను పరిశీలించారు. వీవీ ప్యాడ్‌లకు సంబంధించిన భద్రత వివరాలను జిల్లా ఎన్నికల అధికారి సీఈవోకు వివరించారు. తనిఖీ అనంతరం అందరి సమక్షంలో గోదాం తాళం వేసి సీల్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ, శామీర్ పేట తహసిల్దార్ యాదగిరిరెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐబీ కల్యాణం వెబ్‌సైట్ ఆవిష్కరణ

ఐబీ వెబ్‌సైట్‌ను ఆవిష్కరిస్తున్న విద్యాశంకర భారతి స్వామి

రామంతాపూర్, జూన్ 9: బ్రాహ్మణులు అందరూ అంతస్తులు, ప్యాకేజీల ఆలోచనల పరిధి నుంచి బయట పడి సంస్కృతి సంప్రదాయం పాటించే కుటుంబాల్లోని వారితో వివాహ బాంధవ్యాలను కలుపుకోవాలని పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ విద్యాశంకర భారతి స్వామి సూచించారు. ఇదం బ్రాహ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐబీ కల్యాణం వెబ్‌సైట్‌ను ఆయన సోమవారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ వెబ్‌సైట్‌ను బ్రాహ్మణులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస్,ఛార్టర్డ్ అకౌంటెంట్, వెబ్ డిజైనర్ సుందరం, విష్ణుభట్ల శ్రీరామచంద్ర మూర్తి, జర్నలిస్ట్ లక్ష్మీ తదితర ఇదం సభ్యులు పాల్గొన్నారు.

డివిజన్‌ను అభివృద్ధిలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతా

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్

రామంతాపూర్, జూన్ 9: డివిజన్ పరిధిలోని న్యూరాంనగర్‌లో రూ.12 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం ఇంజినీరింగ్ విభాగం అధికారులు వెన్నెల గౌడ్, ఏఈ రాధిక,కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్‌కు న్యూరామ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, నారాయణరెడ్డి, జగన్, శ్యామ్, న్యూరాంనగర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం పాల్గొన్నారు.

భూభారతితో భూ సమస్యలకు పరిష్కారం

ఘట్ కేసర్: అంకుషాపూర్‌లో అవగాహన సదస్సులో పాల్గొని సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీవో ఉపేందర్ రెడ్డి

శామీర్‌పేట : అలియాబాద్‌లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ సంయుక్త.

ఘట్ కేసర్,జూన్9: భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారంలభిస్తుందని ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిధి అంకుషాపూర్‌లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా భూ సమస్యల పరిష్కారానికి గాను పలువురు ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, తహసీల్దార్ డీఎస్ రజినిలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహన సదస్సులను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

శామీర్‌పేట: ప్రజలు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్లు వెంకటనర్సింహారెడ్డి, యాదగిరిరెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలంలోని మూడుచింతలపల్లి, శామీర్‌పేట రెవెన్యూ గ్రామాల్లో సోమవారం రెవెన్యూ సదస్సులను నిర్వహించి రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. అలియాబాద్‌లో నిర్వహించిన సదస్సులో 37 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ చంద్రఖకర్, మాజీ సర్పంచ్ కంటం కృష్ణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు బండి రాంరెడ్డి, సంజీవరెడ్డి, మల్లేష్‌యాదవ్, వెంకటేశ్, రాము, శ్రీకర్‌రెడ్డి, రైతులుపాల్గొన్నారు.

బాక్స్ డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యత పాటించాలి

మచ్చ బొల్లారం డివిజన్ ఫార్చ్యూన్ ఎన్‌క్లేవ్‌లో బాక్స్ డ్రైనేజీ అవుట్‌లెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 9: బాక్స్ డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యతను పాటించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ డ్రైనేజీ అవుట్‌లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి రూ.1.89 కోట్లతో బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కౌకుర్‌లో ఫార్చ్యూన్ ఎన్‌క్లేవ్‌లో డ్రైనేజీ అవుట్ లెట్ లేకపోవడంతో రోజూ డ్రైనేజీ నీరు రోడ్లపై నిలవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.1.89 కోట్లతో డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఫార్చ్యూన్ ఎన్‌క్లేవ్ నుంచి హరిప్రియ కాలనీ మీదుగా నాగిరెడ్డి కుంటకు చేరుకునే విధంగా బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్చ్యూన్ ఎన్ క్లేవ్ కాలనీవాసులు గౌతమ్, వినోద్ గౌడ్, సీతారామరాజు, సోమోజీ, భుజంగరావు ,సంతోష్, రవికాంత్, శీను, బీఆర్ఎస్ నాయకులు రమేష్, నరేందర్ రెడ్డి, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సందీప్ రెడ్డి, హనుమాన్ చారి, తిరుపతయ్య, సతీష్, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య ఎంబీఏ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ దూరవిద్య కేంద్రమైన ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్ సీడీఈ) ద్వారా అందించే ఎంబీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ మొదటి, మూడు సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 24 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

ప్రయాణికుల భద్రతకు చర్యలు

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో ప్రయాణికుల సామగ్రిని పరిశీలిస్తున్న ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్, ఏఎస్ఐ అనిల్‌కుమార్, సిబ్బంది

చర్లపల్లి, జూన్ 9 : రైల్వే ప్రయాణికుల సంక్షేమం,భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్ పేర్కొన్నారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో జిప్ ఆపరేటింగ్ దొంగతనాలు, భద్రత చర్యలపై ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ అనిల్‌కుమార్‌తో కలిసి రైల్వే ప్రయాణికులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల తమ సామగ్రిని ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రయాణికులు పుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించుకోవాలని, అనుమానాస్పద వస్తువులను గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం రైల్వే టెర్మినల్‌లోని ప్రయాణికుల సామగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ సిబ్బంది, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు హమాలీ కార్మికుడు మృతి

జవహర్‌నగర్, జూన్ 9: లారీలో బస్తాలను తీస్తుండగా ప్రమాదవశాత్తు హమాలీ కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బీజేఆర్‌నగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ సంతోష్‌నగర్‌లో మేకపోగు మట్టయ్య , భార్య ఈస్టరమ్మ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడితో కలిసి నివసిస్తున్నారు. మట్టయ్య (48) స్థానికంగా హమాలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. సోమవారం బీజేఆర్‌నగర్‌లోని ఓ రేషన్ షాపు వద్ద బియ్యం బస్తాలను ఎత్తుతుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.108కు ఫోన్ చేయగా వచ్చి మట్టయ్యను పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. బస్తాలను తీస్తుండగా ప్రమాదవశాత్తు గుండెపోటుతో మరణించి ఉండొచ్చని కుటుంబసభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

హరీశ్‌కుమార్ (ఫైల్)

శామీర్‌పేట, జూన్ 9: వ్యక్తి అదృశ్యమైన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... కడప జిల్లా కొండాపురంకు చెందిన కంచిమరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి తమ్ముడు హరీశ్‌కుమార్ రెడ్డి(32) తూంకుంట మున్సిపల్‌లో భార్యతో నివసిస్తూ కర్కపట్లలోని ఫార్మా కంపెనీలో పని చేస్తున్నాడు. ఈనెల 8న ఇంటినుంచి బయటకి వెళ్లిన ఆయన రాత్రి అయినా తిరిగి ఇంటికి రాలేదు. దీంతో ఆయన కోసం వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో సోమవారం శామీర్‌పేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. అదృశ్యమైన హరీష్‌కుమార్‌రెడ్డి దాదాపు 5–6 అంగుళాల ఎత్తు, చామకనచాయ, వంటిపై పచ్చటి టీషర్ట్, జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో మాట్లాడుతాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. వ్యక్తి వివరాలు తెలిసిన వారు 8712554144, 9490617142 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మేడ్చల్, జూన్ 9 : మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసుల కథనం ప్రకారం... మేడ్చల్ పారిశ్రామికవాడలోని శ్రీనాథ్ స్పిన్నర్స్ కంపెనీ పక్కన 55–60 ఏండ్ల మధ్య ఉన్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు ఒంటిపై బ్లూ కలర్ షర్ట్, బ్లూ కలర్ షార్ట్ ధరించి ఉన్నాడు. ఎడమ చేతిపై టి